## ఆర్టీసీ బస్సు ఢీకొని యువతి మృతి

మాదాపూర్, సెప్టెంబర్ 14: రోడ్డు దాటుతున్న యువతిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన శనివారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణ మోహన్ కథనం ప్రకారం ... బర్కత్‌పుర తానాకు చెందిన వినోద్ కుమార్తె కలువ మాధవి (25) ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 13న ఆమె తన విధులు ముగించుకొని కొత్తగూడ చౌరస్తా నుంచి సైబర్ టవర్ వైపు రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు (టీఎస్ 10 యుబి 8168) డ్రైవర్ అతివేగంగా నడిపి వెనక నుంచి ఢీకొట్టాడు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా సమీపంలో ఉన్న కిమ్స్ దవాఖానకు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి గాంధీ దవాఖానకు తరలించారు. కాగా ఈ నెల 14న సాయంత్రం చికిత్స పొందుతూ యువతి మృతి చెందింది.

## శ్రీవాణి గిరిజా నాటక అకాడమీ ఆధ్వర్యంలో సన్మానం



తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం శ్రీవాణి గిరిజా నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పద్మశ్రీ డా.ఎల్ల వెంకటేశ్వర్ రావు, ఎల్ల త్రిమూర్తులమ్మను సన్మానిస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

St. Peter's Engineering College
(UGC - AUTONOMOUS)
(A Non Minority Institute, Approved by AICTE & Affiliated to JNTUH)
Accredited by NAAC with 'A' grade
Maisammaguda , Medchal Dist. Hyd-100 Website: www.spechyd.ac.in
Ph:9032008578, 9959222269, 9000008578

ADMISSION NOTIFICATION-M.TECH-CATEGORY-B [SEATS FOR 2024-25]

Application forms for admission into 1st year M.Tech in the following courses under Category-B Seats can be obtained from the college counter /downloaded from the college website.

| Course | Intake | Intake |
|---|---|---|
| AI & DS | 12 | 04 |
| EPS | 06 | 02 |

Filled in application along with copies of relevant certificates and registration fee of Rs.2000/- (Non–refundable) in cash or by D.D. in favour of the Principal, St. Peters Engineering College, payable at Hyderabad can be submitted in person at the college on any working day between 10.00a.m. to 4.00 p.m. or by post so as to reach on or before 19/09/2024 by 4:00 P.M. The tuition fee fixed by TAFRC is Rs.62,000/-p.a. The eligibility and admission will be as per the rules of the Government of Telangana .

Date:-15/09/2024 Secretary

# ఆస్తి కోసం బామ్మర్దిని కడతేర్చిన బావ

- హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరణ
- గచ్చిబౌలిలో హత్య... ఆంధ్రాలో అంత్యక్రియలు
- అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతుడి తండ్రి
- బావ మరో ఇద్దరు నిందితులు అరెస్టు



గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో కేసు వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు



మృతుడు యశ్వంత్(ఫైల్)

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 : ఆస్తి కోసం బామ్మర్దిని కడతేర్చాడు బావ. బామ్మర్దిని అడ్డు తొలగించుకుంటే ఆస్తి మొత్తం తనకు దక్కుతుందని ప్రణాళిక రచించాడు. రూ.10 లక్షల సుపారీ ఇచ్చి మరో ఇద్దరితో కలిసి బామ్మర్దిని గొంతునులిమి హత్యచేయించి ఆత్మహత్యగా చిత్రీకరించాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఉంటున్న అత్తింటివారిని నమ్మించి మృతదేహాన్ని ఖననం చేయించి అంత్యక్రియలు చేయించాడు. అత్తింటివారు తమ కొడుకు మృతిపై అనుమానాలున్నాయని స్థానిక పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు హత్యకేసును ఛేదించి ప్రధాన నిందితుడు అల్లుడుతో పాటు మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను శనివారం మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్, నెల్లూర్ జిల్లా, కావలి జనతాపేట ప్రాంతానికి చెందిన మద్దసాని ప్రకాశం వ్యాపారవేత్త. కావలిలో బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ప్రకాశంకు కుమార్తె అమూల్య, కుమారుడు యశ్వంత్ సంతానం. 2017లో కూతురు అమూల్యకు నెల్లూరు జిల్లా అగ్రహారానికి చెందిన గోగుల శ్రీకాంత్‌తో వివాహం అయింది. శ్రీకాంత్ నగరంలోని కొండాపూర్ రాఘవేంద్రకాలనీలో నివాసం ఉంటూ గచ్చిబౌలి జయభేరి ఎన్‌క్లేవ్‌లో బాలాజీ వర్కింగ్ మెన్స్‌హాస్టల్ నిర్వహిస్తున్నాడు. గత ఐదేండ్లుగా అక్క, బావలతో ఉంటున్న మద్దసాని యశ్వంత్ నగరంలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడు. కొంతకాలంగా ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు. కాగా శ్రీకాంత్ భార్య అమూల్య గర్భవతి కావడంతో పుట్టింటికి వెళ్లింది. బావ శ్రీకాంత్, బామ్మర్ది యశ్వంత్ మాత్రమే ఉంటున్నారు. హాస్టల్ నిర్వహిస్తున్న శ్రీకాంత్ ఆన్‌లైన్‌లో కోడిపందాలు, బెట్టింగ్‌లు కాస్తూ డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు అదనంగా అప్పుల ఊబిలో చిక్కుకున్నాడు. ఆర్థికంగా ఇబ్బందుల్లో కూరుకుపోవడంతో అత్తింటి ఆస్తిపై కన్నేశాడు. ఎలాగైనా తన బామ్మర్దిని అడ్డు తొలగిస్తే ఆస్తి తన సొంతమవుతుందని భావించి కుట్ర పన్నాడు.

### హత్యకు రూ.10 లక్షల సుపారీ..

శ్రీకాంత్ హాస్టల్‌లో వంటమనిషిగా పనిచేస్తున్న కర్ణాటక రాష్ట్రం.. కరావర్ జిల్లాకు చెందిన పులిశ్రామని ఆనంద్(35)తో రూ.10 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అడ్వాన్సుగా రూ.2లక్షలు చెల్లించాడు. తన బామ్మర్ది యశ్వంత్‌ను అడ్డు తొలగించాలని ప్రణాళిక రచించారు. యశ్వంత్‌ను హత్యచేసి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు అందర్నీ నమ్మించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం ఆనంద్ తన స్నేహితుడు అంబటి వెంకటేశ్(23) సహాయం కోరాడు. కాగా ఈనెల 2న రాత్రి హాస్టల్‌లో ఉన్న యశ్వంత్ మెడకు గొంతునులిమి హత్యచేశారు. అనంతరం ఫ్యాన్‌కు ఉరివేసుకొని యశ్వంత్ ఆత్మహత్య చేసుకున్నట్లు చున్నీతో బిగించి చిత్రీకరించారు. పథకంలో భాగంగా హాస్టల్ సీసీ కెమెరాలు మూడు రోజుల ముందే తొలగించారు. రాత్రికిరాత్రే అత్తింటివారికి ఫోన్ చేసి యశ్వంత్ ఆత్మహత్య చేసుకున్నాడని, పోలీసులకు తెలిస్తే పోస్టుమార్టం చేస్తారని, హాస్టల్‌పై కేసు అవుతుందని నమ్మించి గుట్టుచప్పుడు కాకుండా కారులో యశ్వంత్ మృతదేహాన్ని అత్తింటికి తీసుకెళ్లాడు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుకు వెళ్లాక అంబులెన్సు తీసుకొని మృతదేహం తరలించాడు. అత్తింటివారు అంత్యక్రియలు వెంటనే చేయాలని, ఆత్మహత్య కాబట్టి పూడ్చిపెడితే ఇబ్బంది అవుతుందని ఖననం చేయాలని ఒప్పించి ఈ నెల 3వ తేదీన అంత్యక్రియలు నిర్వహించారు. అల్లుడి హడావిడి, కదలికలపై మృతుడు యశ్వంత్ కుటుంబసభ్యులు, బంధువులకు అనుమానం వచ్చింది. దీంతో కొద్ది రోజులకు నగరానికి చేరుకుని హాస్టల్‌లో విచారించి పరిశీలిస్తే యశ్వంత్ మృతిపై పలు అనుమానాలు రేకెత్తాయి. వెంటనే మృతుడి కుటుంబ సభ్యులు గచ్చిబౌలి పోలీసులకు 10వ తేదీన ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి మృతుడి బావ శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. దీంతో నిందితుడు గోగుల శ్రీకాంత్‌తో పాటు అతడి నుంచి సుపారీ తీసుకొని యశ్వంత్‌ను హత్యచేసిన ఆనంద్, వెంకటేశ్‌లను పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.90 వేల నగదు, 4 సెల్‌ఫోన్లు, ఓ చున్నీ, మారుతీ బ్రీజాకారును స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన గచ్చిబౌలి డిటెక్టివ్ సీఐ శ్రీనివాస్, ఎస్‌ఐ శోభన్ బాబులను ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు.

## ఐదో అంతస్తుపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

చిక్కడపల్లి, సెప్టెంబర్ 14 : అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తు పై నుంచి దూకి యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం... రాంనగర్ హరినగర్ ప్రాంతానికి చెందిన ముజామిల్ బేగ్ కుమార్తె సనాబేగం(26)కు తోఫి రెహ్మాన్‌తో 2021లో వివాహం జరిగింది. పిల్లలు పుట్టడం లేదనే కారణంతో రేహ్మాన్ విడాకులు తీసుకున్నాడు. దీంతో అప్పటి నుంచి సనాబేగం తల్లిదండ్రుల వద్దే ఉంటుంది. శనివారం ఇంట్లో వారికి బ్యాంకులో పని ఉందని వెళ్లిన ఆమె రాంనగర్ చౌరస్తా సమీపంలోని గిరిశిఖర్ అపార్ట్‌మెంట్ వద్దకు వచ్చింది. సనాబేగం నేరుగా మెట్ల ద్వారా పై అంతస్తుకు వెళ్లింది. దీనిని గమనించిన అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ ఆమెను అడుగుతుండగానే ఐదో అంతస్తుకు వెళ్లి కిందికి దూకింది. దీంతో తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసును ఎస్సై మౌనిక దర్యాప్తు చేస్తున్నారు.

## తప్పిన విద్యుత్ ప్రమాదం

షార్ట్ సర్క్యూట్‌తో ధ్వంసమైన ఎలక్ట్రానిక్ వస్తువులు



కాలిపోయిన టీవీలను చూపిస్తున్న చిలకల బస్తీవాసులు

చంపాపేట, సెప్టెంబర్ 14: విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా హై ఓల్టేజీ కరెంట్ సరఫరా చేయడంతో షార్ట్ సర్క్యూట్‌తో ఇండ్లలోని ఎలక్ట్రికల్ వస్తువులు పూర్తిగా పాడయ్యాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. చంపాపేట విద్యుత్ సౌధ నుంచి చంపాపేట చిలకల బస్తీ ఏరియాకు శుక్రవారం తెల్లవారు జామున, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా హై ఓల్టేజీ విద్యుత్‌ను సరఫరా చేశారు. దీంతో బస్తీలోని ఇండ్లల్లో షార్ట్ సర్క్యూట్ జరిగి కరెంట్ మీటర్లు, రిఫ్రిజిరేటర్లు, కరెంట్ మోటర్లు, టీవీలు, ఫ్యాన్లు, ఏసీలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయని, లక్షల్లో నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇందుకు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి తమకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

# గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

- పెద్ద అంబర్‌పేట్‌లో భారీగా గంజాయి పట్టివేత
- ఎనిమిది మంది అరెస్ట్
- రూ.60లక్షల విలువైన 170కిలోల గంజాయి సీజ్



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషీ

సిటీబ్యూరో, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ): గంజాయి సరఫరా, విక్రయాలు, వినియోగంపై అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శుక్రవారం రాత్రి నగరంలో భారీగా గంజాయి పట్టుకుని సీజ్ చేశారు. ఈ కేసులో 8 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.60లక్షల విలువ చేసే 170 కిలోల గంజాయితో పాటు ఒక వ్యాన్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం అబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషీ కేసు వివరాలు వెల్లడించారు. ఒడిశాకు చెందిన ఇస్మాయిల్ తురికి వృత్తిరీత్యా పొక్లెయిన్ ఆపరేటర్. ఛత్తీస్‌ఘడ్, రాయపూర్‌లోని ఓ విద్యుత్ సరఫరా సంస్థలో పొక్లెయిన్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఇస్మాయిల్‌కు ఒడిశాకు చెందిన గంజాయి సరఫరాదారుడు సంతోష్‌తో పరిచయం ఏర్పడింది. గంజాయి రవాణా చేస్తే సులభంగా ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించవచ్చని సంతోష్ ద్వారా ప్రేరేపితుడైన ఇస్మాయిల్ డబ్బు కోసం గంజాయి స్మగ్లింగ్ చేయడం ప్రారంభించాడు. ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్, మాండ్ల ప్రాంతంలో గంజాయి విక్రయిస్తూ అక్కడి పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో 11నెలల పాటు జైలు శిక్ష అనుభవించినా అతడి ప్రవర్తనలో మార్పు రాలేదు. జైలు నుంచి విడుదలైన తరువాత తన స్నేహితులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడి పకడ్బందీగా గంజాయి స్మగ్లింగ్ చేయడం మొదలు పెట్టాడు. ఇందులో భాగంగానే ఒడిశా నుంచి మహారాష్ట్రకు డీసీఎం వ్యాన్‌లో గంజాయి తరలిస్తుండగా శుక్రవారం రాత్రి పెద్ద అంబర్‌పేట వద్ద ముందస్తు సమాచారంతో మాటు వేసిన అబ్కారీ అధికారులు డీసీఎం వ్యాన్‌ను ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో వ్యాన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాక్‌లలో పెద్ద ఎత్తున గంజాయి సంచులు బయటపడ్డాయి. దీంతో ప్రధాన నిందితుడైన ఇస్మాయిల్‌తో పాటు పూణేకు చెందిన మహ్మద్ ఆసిస్ రాజన్, శైలేంద్రకారత్, జీవన్ నానా నికిత్, వినయ్ ముకురే, ఒడిశాకు చెందిన గిరి లక్ష్మీనారాయణ భారీఖ్, ధర్మరాజు దొర, అమర్‌లను అబ్కారీ అధికారులు అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.60లక్షల విలువైన 170కిలోల గంజాయి, డీసీఎం వ్యాన్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ భాస్కర్, డీఎస్పీలు తుల శ్రీనివాసరావు, తిరుపతి యాదవ్, ఎస్టీఎఫ్ సీఐలు వెంకటేశ్వర్లు, నాగరాజు, ఎస్ఐ శివకృష్ణ, కానిస్టేబుళ్లు వేణు, శివప్రసాద్, మౌలా అలీ, భరత్ చంద్ర, దినేశ్ కార్తిక్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు సిబ్బందిపై సస్పెన్షన్ ఎత్తివేత

సిటీబ్యూరో, సెప్టెంబర్ 14(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు కారణాలతో సస్పెన్షన్‌కు గురైన 19మంది పోలీసు సిబ్బందికి ఊరట కలిగిస్తూ హైదరాబాద్ సీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు వారిపై ఉన్న వేటును ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాబితాలో ఒక్క సీఐతోపాటు ఏడుగురు ఎస్ఐలు, నలుగురు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుల్, హోంగార్డులు ఉండగా... సంబంధిత పోలీసు స్టేషన్లలో రిపోర్టు చేయాల్సిందిగా సీపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే ఇటీవల మధురానగర్ పీఎస్ పరిధిలో వీసీ సమావేశంలో ఉన్నతాధికారుల వేధింపులు తాళలేక తిరగబడి, సస్పెండ్ అయిన కానిస్టేబుల్ తిరుపాల్ నాయక్‌పై వేటు ఎత్తివేయగా, తాజా ఆదేశాల్లో ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేస్తూ, ఖైరతాబాద్ పీఎస్‌కు బదిలీ చేశారు.

### గణేశ్ మహరాజ్‌కి జై..

నగరంలో వినాయక చవితి వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన కొలనులో నగరవాసులు ప్రతిష్ఠించిన గణనాథులను శనివారం నిమజ్జనం చేశారు. నిమజ్జనం కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు సంతోషంగా పాల్గొన్నారు.






## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085 NT-331742

**కేరళ ఆయుర్వేద పంచకర్మ**

★శ్రీ రామాంజనేయ కేరళ ఆయుర్వేద పంచకర్మ, పటాన్ చెరు, స్పైన్ (వెన్నుపూస) సమస్యలు, డిస్క్ ప్రాబ్లమ్స్, పర్మినెంట్ క్యూర్ చేయబడును. సంప్ర: డా. సి.హెచ్.రావ్, ఫోన్: 9441279624. NT-331761

**PEST CONTROL**

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-332645

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి, మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9398709618. NT-333108

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-335055

**BUSINESS OFFER**

★మంచి ప్రాఫిట్‌గల బిజినెస్‌కి బిస్కెట్స్ & జనరల్ ఐటమ్స్ హోల్‌సేల్ చేయడానికి ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్స్ కావలెను. 8106734546. NT-332644

★హైదరాబాద్ ఏరియాలో సూపర్ స్టాకిస్ట్ కావలెను. రెండు నెలల్లో మీ పెట్టుబడిని డబుల్ చేసుకోవచ్చు. ఒక్కరికి మాత్రమే అవకాశం. 9381721590. NT-336718

**BUSINESS**

★Wanted 7 to 14 Acres of Land in R1 Zone for High-Rise Iconic Towers of 40 Floors on attractive terms, around ORR. Call: 9912188833. NT-04317

**TOURS & TRAVELS**

★మహాదేవ టూర్స్: 20/09 చార్‌ధామ్ 26 వేలు 12 క్షేత్రా; 06/11 కాశీ 16 వేలు 7 క్షేత్రా; 25/11 రామేశ్వరం 19 వేలు 25 క్షేత్రా; 20/11 కామాఖ్యా + ఖాశీ 13 క్షేత్రా 30 వేలు స్లీపర్ బస్సు. @ 9908844377. NT-336713

**OLD AGE HOME**

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్, ఉప్పల్ మరియు ECIL- కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715. NT-331743

★ఈశ్వర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్: 24/7 వృద్ధులకు, పేషెంట్లకు ఇంటిపనికి, వంటపనికి, పిల్లలను చూసుకోవడానికి (M/F) వర్కర్స్‌ను మీ ఇంటికి పంపించగలము. Ph: 8374551099, 8977641099. NT-331678

**EDUCATION**

★Admissions Open: Fashion Designing విరించి ఇన్‌స్టిట్యూట్ జాబ్ గ్యారంటీ. Branches: తార్నాక, వనస్థలిపురం. 9703165371. NT-22217

**KIDNY STONES**

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332616

**TO-LET-COMMERCIAL**

★18 Lakhs per month Sale, Top Brand Tiffins Center for Lease at Karmanghat. Contact: 9848991127 NT-334801

**PLOT FOR SALE**

★800 Sq.yards (East & West Facing) Sale in Sanctum at Chevella. (Owner) Facing 80 Ft. Road. Phone: 7893218886, 8125590714. NT-331655

★ఘట్‌కేసర్‌లో కలిసిన HMDAలో ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-332587

★అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేకి ఆనుకొని ఫోర్త్ సిటీకి అతి చేరువలో, ఫార్మాసిటీ దగ్గర, మైసిగండి టెంపుల్ వెనకాల DTCP అప్రూవల్ లేఅవుట్‌లో గజం: 11,000/-లకే ఓపెన్ ప్లాట్లు కలవు. Ph: 9603849814. NT-332577

★Ghatkesar, Aushapur, భువనగిరి, యాదగిరిగుట్ట, Choutuppalలో HMDA వెంచర్లలో ప్లాట్లు అమ్మబడును. 50% బ్యాంకు లోన్స్ సౌకర్యం కలదు. సంప్ర: 9059909744. NT-333109

**HMDA PLOTS**

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

**LAND FOR SALE**

★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888. NT-326226

**FLAT FOR SALE**

★Dilsukhnagar Chaitanyapuri 3 BHK 2150 Sft., 2 BHK 850 Sft., 24 hrs. Water, Lift, Generator, Under Construction.Ph: 9866208371, 9121868110. NT-98476

**HOUSE FOR SALE**

★G+1, Vansthalipuram, West Face, 125 Sq. yards House for Sale. 9912463727, 9985853727. NT-333054

★4BHK Duplex Villa 2200 Sft. in 300 Yds. in Doctors Cly., Behind White House, S/F, Just 10 Min. Walk to Metro, Malls. Rs. 3.50 Cr. 7671062499. NT-326243

**WANTED**

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ. 8K to 20K మరియు టీం లీడర్స్ శాలరీ: 25K to 1 Lakh వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-333110

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★ఇంట్లో ఇంటిపని, వంటపని చేయుటకు ''ఆంధ్ర ఆడ వంటమనిషి'' కావలెను. మంచి జీతం + ఫ్రీ ఫుడ్ + ఫ్రీ వసతి ఇవ్వబడును. ఫోన్: 9985168764. NT-331680

★Wanted LIC Advisors: Pt/Ft. Earn unltd. Income with Flexible work hrs. Qual: 10th and above. Loc: Sec-bad. 9700971060. NT-04371

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో Sales & Door to Door మార్కెటింగ్ చేయడానికి Males & Females కావలెను. Quali: Inter, Degree. మంచి Salary + కమీషన్. Office: Uppal. 8341205679. NT-336719

**CHANGE OF NAME**

★I, *PEDHA VENKATA HANUMANTHU*, F/o. Pedda Venkata Shiny Latha, R/o. Flat No. 401, Sunrise Home Apartment, Road No. 4B, Panchavati Colony, Manikonda, R.R. District, TS. In My Daughters Passport No: P7055190, Name mentioned incorrect. The actual & correct Name is *PEDDA VENKATAPPA HANUMANTHU*. NT-335803

★I, *PEDDA SHINY LATHA*, D/o. Pedda Venkatappa Hanumanthu, R/o. Flat No. 401, Sunrise Home Apartment, Road No. 4B, Panchavati Colony, Manikonda, R.R.District, TS. Passport No: P7055190 have Changed My Name to *PEDDA VENKATA SHINY LATHA*. NT-335803

**BVL INFRA**
Ahmedguda, Dammaiguda Municipality ECIL, Hyderabad.
1&2 BHK Delux Flats For Sale @ Lakshmi Surya Towers
hmda Approved Lay Out
Ready to move
Close to International Schools and St.Andrews School, Just 4 KM to Keesara Entry of ORR
100% Vaastu
9848014988
9912062442

**CHANGE OF NAME**

★I, SANDEEP MISHRA, S/o. Ramesh Ohmprakesh Mishra (Old Name) and Resident of H.No. 6-2-17, Plot No. K-3, Suncity - Bandlaguda Jagir Village, RR Dist.-500 086, Telangana State have Changed My Father's Name as RAMESH ONKAR PRASAD MISHRA (New Name as per My Document) vid affidavit Dt. 13-09-2024, sowrn before Notary P.Devadas Advocate, Moinabad, Hyderabad. NT-23909

★I, DEVENDAR GUMMADI, S/o. Narsimha, R/o. H.No. 4-9-359/P 182, Vishnunagar Colony, Hayathnagar, R.R.Dist., T.S. My Name has mentioned in My Wife Passport as DEVENDAR REDDY GUMMADI. In My Aadhaar Card & Driving License My Name mentioned as DEVENDAR GUMMADI. Both Names are belongs to me only. NT-333134

**LOST**

★I, NANDURI SHIVA SHYAM, S/o. Gangadhar Krishna Kishore, R/o. H.No. 9-55/60, Keshava Nagar, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri Dist. I Lost My Passport No: L9588861 & B33010960. If any found, please Call: 8754986967. NT-335056

★I, NARAHARISETTI SRI SAI PRIYANKA, D/o. N.Rama Mohana Rao, Age: 33 Y. I have Lost My Indian Passport bearing No: H0449364. If any found, Ph: 9492525149. NT-335803

★I, KAMISHETTY AKANKSH DATTA, S/o. K.Srinivasulu, R/o. 8-43/3/9, G-1 VR Laxmi Paradise, Srinivasa Colony, Opp. PRM School, Boduppal, Medchal-Malkajgiri Dist. Lost My Original Passport No: V3201155 while missing Passport Office. If found, please Cont: 9346037620. NT-Rajeev

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857
: 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | : 9182777126
E.C.I.L: 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | : 9182777204 | : 9182777205